RNI: APTEL/2013/54506

# నేటి ప్రస్థానం

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ | బుధవారం 29-7-2026 | సంచిక: 13 | సంఖ్య: 301 పేజీలు: 8 | వెల: 5/- | ఎడిటర్: సందీప్ గౌడ్ వి






2లో

### శివరాజ్ సింగ్ చౌహాన్ తో

# రేవంత్ భేటీ..

## 11.56 లక్షల ఇళ్లను కేటాయించాలని విన్నపం

- గత ప్రభుత్వ హయాంలో గృహనిర్మాణ రంగం నిర్లక్ష్యానికి గురైందని కేంద్ర మంత్రికి తెలిపిన రేవంత్
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఉపాధి హామీ జాబితాలో చేర్చాలని విన్నపం
- గ్రామీణ కుటుంబాలను ఆదుకునేందుకు ఉపాధి హామీ పథకాన్ని విస్తరించాలన్న సీఎం

ఢిల్లీ : ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్రానికి చెందిన పలు కీలక గ్రామీణాభివృద్ధి అంశాలు, గృహ నిర్మాణం, ఉపాధి హామీ పథకాల విస్తరణపై సుదీర్ఘంగా చర్చించారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో గ్రామీణ గృహనిర్మాణ రంగం తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి రేవంత్ వివరించారు. ఈసారి నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు

(మిగతా 2వ పేజీలో)

# అమరావతి అంటే ఆ 29 గ్రామాలే కాదు..

- విజయవాడ, గుంటూరుతో కలిపి చూడాలి: సీఎం చంద్రబాబు
- రాజధాని పనుల పురోగతిపై సీఎం చంద్రబాబు సమీక్ష
- స్పీడ్, క్వాలిటీ, డెలివరీ లక్ష్యంగా పనిచేయాలని సూచన
- పనుల్లో వేగం పెంచాలని కాంట్రాక్ట్ సంస్థలకు ఆదేశం
- ఆర్థిక సమస్యలు ఉండవని, ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ
- ఇకపై క్షేత్రస్థాయిలో తానే స్వయంగా పనులను పర్యవేక్షిస్తానని వెల్లడి





### అమెరికాలో మరో రోడ్డు ప్రమాదం..

### తెలంగాణ మహిళ దుర్మరణం

- న్యూజెర్సీ రోడ్డు ప్రమాదంలో దీపారెడ్డి అనే మహిళ మృతి
- కారు సిగ్నల్ వద్ద వేచి ఉన్న సమయంలో వెనకనుంచి ఢీకొన్న మరో కారు
- దీపారెడ్డిది రంగారెడ్డి జిల్లా ఆకుతోటపల్లి గ్రామం

2లో

### తెలంగాణలో ఏర్పడేది డబుల్ ఇంజిన్ సర్కారే: రాంచందర్‌రావు



- తెలంగాణలో బీజేపీ క్రమంగా బలోపేతం అవుతోందన్న రాంచందర్ రావు
- చదువుకున్న యువత పార్టీలో చేరుతున్నారని వెల్లడి
- సనాతన ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని వ్యాఖ్య

### బ్లాక్‌మెయిల్ కోసమే హైడ్రా: రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్

- హైడ్రా కమిషనర్ గా ఏవీ రంగనాథ్ ను తొలగించాలన్న హైకోర్టు
- హైకోర్టు ఆదేశాలు రేవంత్ ప్రభుత్వానికి చెంపపెట్టు అన్న కేటీఆర్
- హైడ్రా పేరుతో ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని ఆరోపణ



# మంత్రి పదవికి నారా లోకేశ్ వెంటనే రాజీనామా చేయాలి: రోజా

- డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయన్న రోజా
- 427 మందికి అక్రమంగా పోస్టులు కట్టబెట్టారని ఆరోపణ
- లోకేశ్ రాజీనామా చేసేంత వరకు పోరాటం ఆగదని వ్యాఖ్య



డీఎస్సీ ఉపాధ్యాయ నియామకాల నిర్వహణలో భారీగా అక్రమాలు, కుంభకోణం జరిగాయంటూ మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు రోజా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పై నిప్పులు చెరిగారు.

2లో



### హైదరాబాద్ పోలీసుల అదుపులో ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి!

- మహిళా ట్రైనీ ఐపీఎస్ ఫిర్యాదుతో కేసు నమోదు
- మిర్యాలగూడ వద్ద ట్రేస్ చేసి అత్తాపూర్ స్టేషన్‌కు తరలింపు
- ఆరోపణలు అవాస్తవమన్న ఉదయ్ రెడ్డి.. విచారణకు సహకరిస్తానని వెల్లడి

హైదరాబాద్ : మహిళా ట్రైనీ ఐపీఎస్ పై లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ట్రైనీ ఐపీఎస్ అధికారి ఉదయ్ కృష్ణారెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం ఉమ్మడి నల్గొండ జిల్లా మిర్యాలగూడ సమీపంలో ఆయన్ను

(మిగతా 2వ పేజీలో)

2లో

# పార్టీ లైన్ దాటలేదు..

- దుష్టశక్తుల వల్లే వివాదం: టీడీపీ కమిటీ ముందు బోండా ఉమ వివరణ
- గుంటూరు సభ వివాదంపై టీడీపీ కమిటీకి వివరణ ఇచ్చిన బోండా ఉమ
- పార్టీ లైన్ దాటలేదని, చంద్రబాబు ఆదేశాలే శిరోధార్యమని స్పష్టీకరణ
- సోషల్ మీడియా, కొన్ని దుష్ట శక్తులు తన మాటలను వక్రీకరించాయని ఆరోపణ
- అంబటి రాంబాబుతో జరిగింది బహిరంగ పలకరింపులే, రహస్య భేటీ కాదన్న ఉమ
- భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కావని పార్టీకి హామీ



గుంటూరులో జరిగిన ముద్రగడ పద్మనాభం సంస్మరణ కార్యక్రమంలో వైసీపీ నేత అంబటి రాంబాబుతో సమావేశం కావడంపై చెలరేగిన వివాదంపై తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు వివరణ ఇచ్చారు. దీనిపై పార్టీ అధిష్ఠానం ఏర్పాటు చేసిన విచారణ కమిటీ ముందు మంగళవారం ఆయన హాజరయ్యారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి నిమ్మల రామానాయుడులతో కూడిన కమిటీకి తన వాదనను సమగ్రంగా వినిపించారు. తాను పార్టీ లైన్‌ను ఎప్పుడూ దాటలేదని, చంద్రబాబు ఆదేశాలను ధిక్కరించే ప్రసక్తే లేదని, చంద్రబాబు

నేటి ప్రస్థానం
తెలుగు దినపత్రిక

# అమరావతి అంటే ఆ 29 గ్రామాలే కాదు..



రాజధాని అమరావతిని కేవలం 29 గ్రామాల సముదాయంగా మాత్రమే చూడరాదని, విజయవాడ, గుంటూరు నగరాలను కలుపుకొని ఒక బృహత్ ప్రణాళికగా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ రెండు నగరాల్లోనూ మౌలిక వసతుల ప్రాజెక్టులను రాజధానికి అనుసంధానంగా అభివృద్ధి చేసినప్పుడే సమగ్ర రాజధాని రూపుదిద్దుకుంటుందని ఆయన అన్నారు. మంగళవారం సచివాలయంలో రాజధాని నిర్మాణ పనులపై సీఆర్డీఏ అధికారులు, కాంట్రాక్టు సంస్థల ప్రతినిధులతో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రాజధాని నిర్మాణ పనులను 'స్పీడ్, క్వాలిటీ, డెలివరీ' లక్ష్యంగా పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. గతంతో పోల్చితే పనుల్లో వేగం కొంత పెరిగినప్పటికీ, అది ఏమాత్రం సరిపోదని, మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం తరఫున ఆర్థికంగా ఎలాంటి సమస్యలు లేకుండా చూస్తున్నామని, కాబట్టి పనుల్లో ఎక్కడా జాప్యం జరగడానికి వీల్లేదని తేల్చిచెప్పారు. రాజధాని నిర్మాణం వంటి గొప్ప అవకాశం దక్కినందుకు కాంట్రాక్టు సంస్థలు దానిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాజధానిలో రూ. 50,999 కోట్ల విలువైన 95 ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయని, నెలకు కనీసం 7.92 శాతం చొప్పున పనులు పూర్తి కావాలని లక్ష్యంగా నిర్దేశించారు. భూసేకరణ, నిధుల సమీకరణ, అనుమతులు, డిజైన్ల వంటి కీలకమైన అంశాల్లో అన్ని ప్రభుత్వ శాఖలు, ఉన్నతాధికారులు పూర్తి సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రోడ్ల నిర్మాణంతో పాటు పచ్చదనం పెంపుపైనా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. రాజధాని నిర్మాణ పనుల పురోగతిని ఇకపై తాను స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, పలువురు ఉన్నతాధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను తొలగించాలన్న హైకోర్టు ఆదేశాలను సమీక్షిస్తామన్న సీఎం

### హైడ్రా అనేది ప్రభుత్వం తెచ్చిన అతిపెద్ద సంస్కరణ అని వెల్లడి

### ఆక్రమణదారులు నకిలీ పత్రాలతో కోర్టులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపణ



హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను తక్షణం విధుల నుంచి తప్పించాలంటూ హైకోర్టు వెలువరించిన ఆదేశాలపై తెలంగాణ ప్రభుత్వం స్పందించింది. ఈ ఉత్తర్వులను సమీక్షిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైడ్రా కార్యకలాపాలు యథావిధిగా కొనసాగుతాయని, ఆ సంస్థను మరింత బలోపేతం చేస్తామని ఆయన పేర్కొన్నారు. మంగళవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హైడ్రా అనేది తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అతిపెద్ద సంస్కరణ అని అభివర్ణించారు. ఆక్రమణదారులు నకిలీ పత్రాలతో న్యాయస్థానాలను తప్పుదోవ పట్టిస్తూ, సోషల్ మీడియా వేదికగా ఏజెన్సీకి వ్యతిరేకంగా దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. "బతుకమ్మ కుంటను ఆక్రమించింది పేదలా లేక పెద్దలా? ఒక బీఆర్ఎస్ నేత అక్కడ 10 ఎకరాలు కబ్జా చేశారు. ఎన్ కన్వెన్షన్ పేదలదా? గండిపేట చెరువు వద్ద కూల్చివేసినవి సామాన్యుల నిర్మాణాలా?" అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. భూ కబ్జాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. కబ్జాదారులను రక్షించేందుకు భారీగా నిధులు వెచ్చిస్తూ సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు చేయిస్తున్నారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. గతంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన సోమేశ్ కుమార్‌పై 400 కోర్టు ధిక్కరణ కేసులు ఉన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. హైడ్రా విషయంలో ప్రభుత్వానికి పూర్తి స్పష్టత ఉందని, ఒక అధికారిని ఎక్కడ నియమించాలన్నది ప్రభుత్వ విచక్షణాధికారమని ఆయన పేర్కొన్నారు. తప్పుడు కేసులను న్యాయస్థానాల్లోనే ఎదుర్కొంటామని స్పష్టం చేశారు.

## బ్లాక్‌మెయిల్ కోసమే హైడ్రా: రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్

**హైడ్రా కమిషనర్ గా ఏవీ రంగనాథ్ ను తొలగించాలన్న హైకోర్టు**

**హైకోర్టు ఆదేశాలు రేవంత్ ప్రభుత్వానికి చెంపపెట్టు అన్న కేటీఆర్**

**హైడ్రా పేరుతో ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని ఆరోపణ**

**కాంగ్రెస్ నేతల నివాసాలను ఎందుకు కూల్చడం లేదని ప్రశ్న**



హైడ్రా కమిషనర్‌ను తక్షణమే ఆ పదవి నుంచి తొలగించాలని తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు రాష్ట్రం రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపాయి. ఈ పరిణామంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటుగా స్పందించారు. హైడ్రాను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక బ్లాక్‌మెయిల్ సాధనంగా వాడుకుంటోందని, హైకోర్టు తీర్పు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చెంపపెట్టు వంటిదని ఆయన విమర్శించారు. మంగళవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన కేటీఆర్, బిల్డర్లను, సామాన్య పౌరులను లక్ష్యంగా చేసుకుని డబ్బులు వసూలు చేయడానికే హైడ్రాను ప్రయోగిస్తున్నారని ఆరోపించారు. అధికార పక్షానికి చెందిన వారి ఆస్తుల జోలికి వెళ్లడం లేదని, ఇదే నిజమైతే ముఖ్యమంత్రి సోదరుడి అక్రమ కట్టడాలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే హైడ్రాను రద్దు చేస్తామని ఆయన ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. దేశంలో ఏ అధికారి అయినా 63 సార్లు కోర్టు ధిక్కరణకు పాల్పడిన దాఖలాలు ఉన్నాయా అని కేటీఆర్ ప్రశ్నించారు. హైడ్రా రేవంత్ రెడ్డికి వేటకుక్కలా మారిందని, దీనిని అడ్డుపెట్టుకుని బిల్డర్ల వద్ద 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూలు చేస్తున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి సోదరుడి నివాసంతో పాటు కాంగ్రెస్ నేతలు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వివేక్, మహేందర్ రెడ్డి, కేవీపీల అక్రమ కట్టడాలను ఎందుకు కూల్చివేయడం లేదని ప్రశ్నించారు. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే హైడ్రాను బంగాళాఖాతంలో కలిపేస్తామని స్పష్టం చేశారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై కూడా కేటీఆర్ స్పందించారు. ఈ ఉదంతంతో దేశ యువత మొదటిసారిగా మోదీ ప్రభుత్వంపై తిరుగుబాటు బావుటా ఎగురవేసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తన అసమర్థతతో సరైన మద్దతు ఇవ్వలేకపోవడంతో, విద్యార్థులే నేరుగా పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. అవసరం వచ్చినప్పుడు యువత తప్పకుండా స్పందిస్తుందని కేసీఆర్ గతంలోనే చెప్పారని అన్నారు. ధర్మేంద్ర ప్రధాన్ హయాంలో నీట్ పేపర్ మూడుసార్లు లీక్ అయిందంటూ కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు.

## మంత్రి పదవికి నారా లోకేశ్ వెంటనే రాజీనామా చేయాలి: రోజా

తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం సెకండ్ గేట్ వద్ద వైసీపీ యువజన, విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన ర్యాలీలో రోజా పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ పేరు చెప్పి నిరుద్యోగులను మోసం చేస్తూ దీనిని 'దగా డీఎస్సీ'గా మార్చేసిందని ఆమె ఆరోపించారు. జీవో 420 జారీ చేసి అర్హత లేని దాదాపు 427 మందికి అక్రమంగా పోస్టులు కట్టబెట్టారని, పరీక్షల నిర్వహణలో తీవ్ర అక్రమాలు జరిగాయని రోజా విమర్శించారు. డీఎస్సీ స్కామ్‌పై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అక్రమాలకు బాధ్యత వహిస్తూ నారా లోకేశ్ తక్షణమే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లోకేశ్ దిగిపోయే వరకు తమ పోరాటం ఆగేది లేదని హెచ్చరించారు. రూ. 7 వేల కోట్ల బకాయి ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయకుండా కూటమి ప్రభుత్వం విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటోందని రోజా ధ్వజమెత్తారు. ఇదే సమయంలో ఎమ్మెల్యే బొండా ఉమ మంత్రి పదవి కోసం లాబీయింగ్ చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం కేవలం తమ అనుకూల ప్రచార పత్రికలను కాపాడుకోవడంలో మునిగి తేలుతోందే తప్ప... మహిళల రక్షణను, నిరుద్యోగుల భవిష్యత్తును పూర్తిగా గాలికొదిలేసిందని మండిపడ్డారు. బాధితులకు న్యాయం జరిగే వరకు వైసీపీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## తెలంగాణ టీవీ అవార్డులకు పీవీ పేరు?.. మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్ : తెలంగాణలో టెలివిజన్ రంగానికి ప్రత్యేక గుర్తింపు కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. బుల్లితెర కళాకారులు, సాంకేతిక నిపుణులను ప్రోత్సహిం చేలా టెలివిజన్ అవార్డులను ప్రవేశపెట్టే ప్రక్రియ వేగవ ంతమైంది. ఈ అవార్డులకు మాజీ ప్రధాని పీవీ నరసిం హారావు పేరు పెట్టే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు సినిమా టోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడిం చారు. టెలివిజన్ అవార్డు కమిటీ ప్రతినిధులతో మంత్రి సచివాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అవార్డుల లోగో, కేటగిరీలు, పేరుపై విస్తృతంగా చర్చిం చారు. తెలంగాణ సంస్కృతి, ఆత్మను ప్రతిబింబించేలా లోగో, పేరు ఉండాలని మంత్రి సూచించారు. తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు పేరును అవార్డులకు పెట్టే ప్రతిపాదనను పరిశీలిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ అంశంపై ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించిన తర్వాత తుది నిర్ణ యం తీసుకుంటామని చెప్పారు. అవార్డుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. అందుకు అవసరమైన సమగ్ర మార్గదర్శకాలను త్వరగా సిద్ధం చేయాలని టెలివిజన్ అవార్డు కమిటీ సభ్యులకు ఆదేశించారు.

## హైదరాబాద్ పోలీసుల అదుపులో ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి!

గుర్తించిన పోలీసులు, అనంతరం హైదరాబాద్‌లోని అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. హైదరాబాద్ శివరాంపల్లిలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ పోలీస్ అకాడమీలో శిక్షణ పొందుతున్న ట్రైనీ ఐపీఎస్ అధికారిణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల 18న అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. శిక్షణ సమయంలో ఉదయ్ కృష్ణారెడ్డి తనను లైంగికంగా వేధించాడని, దాడికి పాల్పడటంతో పాటు వెంబడించి బెదిరించాడని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. తనకు తెలియకుండా ప్రైవేట్ వీడియోలు తీసి, వాటిని తన భర్తకు పంపి బ్లాక్ మెయిల్ చేశారని కూడా ఆమె ఆరోపించారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) కింద లైంగిక వేధింపులు, దాడి, వెంబడించడం, అక్రమ నిర్బంధం, క్రిమినల్ బెదిరింపులతో పాటు ఐటీ చట్టంలోని పలు సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అనంతరం ఈ కేసు దర్యాప్తును హైదరాబాద్ ఉమెన్స్ సేఫ్టీ వింగ్‌కు బదిలీ చేశారు. ప్రస్తుతం డీసీపీ లావణ్య నాయక్ జాదవ్ పర్యవేక్షణలో విచారణ కొనసాగుతోంది. తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలని కోరుతూ ఉదయ్ రెడ్డి తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా, ఆయనకు మధ్యంతర రక్షణ కల్పించేందుకు న్యాయస్థానం నిరాకరించింది. మరోవైపు, తాను పరారీలో లేనని, అనారోగ్యంతో ఉన్న తన నానమ్మను చూసేందుకు ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా ఊళ్లపాలెం గ్రామానికి వెళ్లానని ఉదయ్ రెడ్డి మీడియాకు తెలిపారు. తనపై వచ్చిన ఆరోపణలన్నీ పూర్తిగా అవాస్తవమని, విచారణకు పూర్తిస్థాయిలో సహకరిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కేసులో నమోదైన సెక్షన్లు, లభ్యమైన ఆధారాల ప్రకారం పారదర్శకంగా దర్యాప్తు జరుపుతామని రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ తెలిపారు. అన్ని కోణాల్లోనూ విచారణ చేపడతామని ఆయన స్పష్టం చేశారు. కాగా, అంతర్గత విచారణలో ప్రాథమికంగా తప్పు తేలడంతో జాతీయ పోలీస్ అకాడమీ ఇప్పటికే ఉదయ్ కృష్ణారెడ్డిని శిక్షణ నుంచి సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే.

## పార్టీ లైన్ దాటలేదు..

ఆదేశాలే తనకు శిరోధార్యమని ఆయన స్పష్టం చేశారు. సోషల్ మీడియాలోని కొన్ని దుష్ట శక్తులు కావాలనే తన మాటలను, అక్కడ జరిగిన సంఘటనను వక్రీకరించి దుష్ప్రచారం చేశాయని ఆయన ఆరోపించారు.

**అసలేం జరిగిందంటే..**

ఈ నెల 25వ తేదీన గుంటూరులో దివంగత నేత ముద్రగడ పద్మనాభం సంస్మరణ సభ జరిగిందని, ఆ కార్యక్రమానికి కాపు జేఏసీ ఆహ్వానం మేరకు తాను వెళ్లానని బోండా ఉమా తెలిపారు. "అది పూర్తిగా రాజకీయాలకు అతీతమైన సంస్మరణ సభ. నేను ఉదయం 11 గంటలకు వెళ్లి, అక్కడ నివాళులు అర్పించి గంటలోపే, అంటే 12 గంటలకు తిరిగి వచ్చేశాను. నేను కూర్చున్న చోటుకే వైసీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు వచ్చారు. ఆయన పలకరిస్తే నేను మాట్లాడాను. ఇది రహస్యంగానో, చాటుమాటుగానో జరిగింది కాదు. మీడియా అంతా అక్కడే ఉంది. బహిరంగ వేదికపైనే ఈ సంభాషణ జరిగింది. ఆ సభకు జనసేన, బీజేపీ, టీడీపీ, వైసీపీ సహా అన్ని పార్టీల నాయకులు హాజరయ్యారు" అని ఉమా వివరించారు.

**దుష్ట శక్తుల వక్రీకరణ వల్లే వివాదం**

ఒక చిన్న విషయాన్ని పట్టుకుని, దానిని వక్రీకరించి సోషల్ మీడియాలో విపరీతంగా ట్రోల్ చేశారని బోండా ఉమా ఆవేదన వ్యక్తం చేశారు. "ఈ వివాదం వెనుక కొన్ని దుష్ట శక్తులు ఉన్నాయి. పార్టీలో గ్యాప్ తేవాలనుకునే వారు ఇలాంటి ప్రచారాలు చేస్తుంటారు. నేను అనని మాటలను కూడా అన్నట్లుగా కొన్ని టీవీ ఛానెళ్లలో ప్రసారం చేశారు. నేను ఆరోజు ఉదయం 12 గంటలకు గుంటూరు నుంచి వచ్చేస్తే, ఆ తర్వాత రోజంతా నా పేరుతో స్టేట్‌మెంట్లు ఎలా వచ్చాయి? ఇదంతా నాపై, పార్టీపై జరుగుతున్న కుట్రలో భాగమే" అని ఆయన ఆరోపించారు.

**పార్టీకి, చంద్రబాబుకు ఎప్పుడూ విధేయుడినే**

తాను 25 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీలో ఉన్నానని, ఏనాడూ పార్టీ గీత దాటలేదని బోండా ఉమా ఉద్ఘాటించారు. "2019 నుంచి 2024 మధ్య కాలంలో ప్రాణాలకు తెగించి పార్టీ కోసం పనిచేశాం. మాచర్ల, గుడివాడ ఘటనలైనా, టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి జరిగినా పార్టీని కాపాడుకోవడానికి ముందున్నాం. చంద్రబాబు ఆదేశాలను, ఆయన ఉద్దేశాలను ధిక్కరించే ఆలోచన నాకు కలలో కూడా రాదు, రాబోదు. ఈ విషయంపైనే కమిటీకి సమగ్రంగా వివరించాను" అని ఆయన తెలిపారు. జరిగిన సంఘటన వల్ల పార్టీకి ఏదైనా నష్టం వాటిల్లిందా అనే కోణంలో అధిష్ఠానం వివరణ కోరిందని, వాస్తవాలను వారికి తెలియజేశానని చెప్పారు.

## శివరాజ్ సింగ్ చౌహాన్‌తో రేవంత్ భేటీ..

'ప్రధాని ఆవాస్ యోజన – గ్రామీణ్' 2.0 కింద తెలంగాణకు 11.56 లక్షల ఇళ్లను కేటాయించాలని కోరారు. అదే సమయంలో, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఉపాధి హామీ జాబితాలో చేర్చి, దానిద్వారా లబ్ధిదారులకు 90 రోజుల పాటు పని కల్పించి ఆర్థిక భరోసా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు, ఎల్‌నినో ప్రతికూల పరిస్థితుల వల్ల దెబ్బతింటున్న గ్రామీణ కుటుంబాలను, రైతులను ఆదుకునేందుకు ఉపాధి హామీ పథకం పరిధిని విస్తరించాలని రేవంత్ రెడ్డి కోరారు. కూరగాయల పందిళ్లు, పశుగ్రాస ప్లాట్ల పెంపకం, మల్బరీ తోటలు, పట్టు పురుగుల పెంపక షెడ్ల నిర్మాణాలతో పాటు భూముల అభివృద్ధి, నీటి సంరక్షణ పనులను ఈ పథకం కింద అనుమతించాలని కోరారు. అలాగే ప్రకృతి వైపరీత్యాల వల్ల దెబ్బతిన్న వ్యవసాయ భూముల పునరుద్ధరణ పనులను కూడా ఇందులో చేర్చి, రైతాంగానికి, గ్రామీణ ఉపాధి రంగానికి కేంద్రం తగిన సహాయసహకారాలు అందించాలని విన్నవించారు.

### అమెరికాలో మరో రోడ్డు ప్రమాదం..

## తెలంగాణ మహిళ దుర్మరణం

**న్యూజెర్సీ రోడ్డు ప్రమాదంలో దీపారెడ్డి అనే మహిళ మృతి**

**కారు సిగ్నల్ వద్ద వేచి ఉన్న సమయంలో వెనకనుంచి ఢీకొన్న మరో కారు**

**దీపారెడ్డిది రంగారెడ్డి జిల్లా ఆకుతోటపల్లి గ్రామం**



అమెరికాలోని న్యూజెర్సీలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తెలంగాణకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ శ్రీపతి దీపారెడ్డి (44) దుర్మరణం చెందారు. ఆమె రంగారెడ్డి జిల్లా ఆమన్ గల్ మండలం ఆకుతోటపల్లి గ్రామానికి చెందినవారు. దీపారెడ్డి తన భర్త రామకృష్ణారెడ్డితో కలిసి న్యూజెర్సీలో నివాసముంటున్నారు. దంపతులిద్దరూ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా స్థిరపడ్డారు. వీరు ప్రయాణిస్తున్న కారు సిగ్నల్ వద్ద వేచి ఉన్న సమయంలో, వేగంగా వచ్చిన మరొక వాహనం వీరి కారును వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో దీపారెడ్డి ఘటనా స్థలంలోనే ప్రాణాలు విడిచారు. సంతోషంగా జీవిస్తున్న కుటుంబంలో ఒక్కసారిగా తీవ్ర విషాదం అలముకోవడంతో స్వగ్రామం ఆకుతోటపల్లిలోనూ, బంధువుల్లోనూ విషాదం నెలకొంది. ఈ ప్రమాదంపై న్యూజెర్సీ స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. దీపారెడ్డి భౌతికకాయాన్ని వీలైనంత త్వరగా స్వదేశానికి తీసుకవచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

### తెలంగాణలో ఏర్పడేది

## డబుల్ ఇంజిన్ సర్కారే: రాంచందర్‌రావు



తెలంగాణలో రాబోయే రోజుల్లో బీజేపీ నేతృత్వంలో 'డబుల్ ఇంజిన్ ప్రభుత్వం' ఏర్పాటు కావడం ఖాయమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దక్షిణ తెలంగాణలో బీజేపీ క్రమంగా బలోపేతం కావడం శు భపరిణామమని, చదువుకున్న యువత పెద్ద సంఖ్యలో పార్టీలోకి చేరుతుండటం మార్పుకు సంకేతమని పేర్కొన్నారు. సనాతన ధర్మాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్న ఆయన... అనేక దేశాలు క్రిస్టియన్, ముస్లిం దేశాలుగా మారినా సనాతన ధర్మాన్ని ఏ శక్తీ నిర్మూలించలేకపోయిందని అన్నారు. ప్రస్తుతం యువజన ఉద్యమాల ముసుగులో విదేశీ నిధులు సేకరిస్తూ దేశాన్ని విభజించేందుకు కొన్ని కుట్రలు సాగుతున్నాయని, దేశ సమగ్రతను కాపాడుకోవడానికి ప్రజలంతా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ూ×=) ప్రక్రియపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని రాంచందర్ రావు తీవ్రంగా ఖండించారు. ఇది ప్రతి పదేళ్లకు ఒకసారి సాధారణంగా జరిగే ప్రక్రియ మాత్రమేనని, దీనిని అడ్డుపెట్టుకుని అనవసర భయాందోళనలు సృష్టించేందుకు యత్నిస్తున్నారని హెచ్చరించారు. దేశ భద్రత విషయంలో ఎలాంటి ఒడిదుడుకులను సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు.




# మద్యం సేవించి వాహనం నడిపితే జైలుకే!

**గుమ్మడిదలలో 11 మందికి జరిమానా.. ఐదుగురికి ఒక రోజు జైలు శిక్ష**

**మద్యం సేవించి వాహనాలు నడపొద్దు: ఎస్ఐ అరుణ్ కుమార్ గౌడ్**

**గుమ్మడిదల, జూలై 28 (నేటి ప్రస్థానం):** మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణమవుతున్న వారిపై గుమ్మడిదల పోలీసులు కఠిన చర్యలు చేపడుతున్నారు. ఈ నెలలో నిర్వహించిన మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించే తనిఖీల్లో 11 మందిని గుర్తించి కేసులు నమోదు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 11 మందికి పరీక్షలు నిర్వహించిన అనంతరం గుమ్మడిదల పోలీసులు వారిని జిన్నారం ప్రథమ శ్రేణి న్యాయస్థానంలో హాజరుపరిచారు. కేసులను విచారించిన న్యాయమూర్తి తేజస్వి ఒక్కొక్కరికి రూ.2,000 చొప్పున జరిమానా విధించడంతో పాటు వారిలో ఐదుగురికి ఒక రోజు జైలు శిక్ష విధించినట్లు గుమ్మడిదల ఎస్ఐ అరుణ్ కుమార్ గౌడ్ తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వాహనదారుల ప్రాణాలతో పాటు ఎదుటి వారి ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడుతుందని ఎస్ఐ అరుణ్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. మద్యం సేవించిన తర్వాత వాహనం నడపకుండా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించి మద్యం మత్తులో వాహనాలు నడిపితే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## మేడ్చల్ టౌన్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీ రాంబాబు గారి ఆధ్వర్యంలో మేడ్చల్ టౌన్ సెక్షన్ విద్యుత్ ఉద్యోగులతో సమీక్షా సమావేశం నిర్వహించబడింది.




మేడ్చల్ 28 .(నేటి ప్రస్థానం) ఈరోజు గౌరవనీయులైన మేడ్చల్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ జ్ఞానేశ్వర్ గారు, సీనియర్ ఎకౌంటు ఆఫీసర్ శ్రీ ప్రభు గారు,డివిజనల్ ఇంజనీర్ శ్రీ జాన్ గారు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ శ్రీ రాజమల్లేశం గారు, అలాగే మేడ్చల్ టౌన్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీ రాంబాబు గారి ఆధ్వర్యంలో మేడ్చల్ టౌన్ సెక్షన్ విద్యుత్ ఉద్యోగులతో సమీక్షా సమావేశం నిర్వహించబడింది.ఈ సమావేశంలో వినియోగదారులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందేలా తీసుకోవాల్సిన చర్యలు, అత్యవసర సేవల ఫిర్యాదులను అత్యల్ప సమయంలో పరిష్కరించే విధానం, ఉద్యోగులకు అవసరమైన దిశానిర్దేశం, అలాగే రాబోయే కాలంలో చేపట్టనున్న అభివృద్ధి పనులపై సమగ్రంగా సమీక్ష నిర్వహించి, పలు సూచనలు మరియు ఆదేశాలు జారీ చేయడం జరిగింది

# సైబర్ మోసాల కట్టడికి డిజిటల్ పేమెంట్ ఇంటెలిజెన్స్

ఆన్‌లైన్ మోసాలను అరికట్టేందుకు డిజిటల్ పేమెంట్ ఇంటెలిజెన్స్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసినట్లు కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి అధునాతన సాంకేతికతను ఉపయోగించి, బ్యాంకులు, ఆర్థిక సంస్థలను అప్రమత్తం చేసేందుకు ఈ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ మేరకు రాజ్యసభలో అడిగిన ప్రశ్నకు ఆమె లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

# గుమ్మడిదల పీహెచ్‌సీపై డీఎంహెచ్‌ఓ ఆకస్మిక తనిఖీ

## వైద్య సేవలు, రికార్డుల నిర్వహణపై పరిశీలన.. సంతృప్తి వ్యక్తం చేసిన డాక్టర్ లలితాదేవి

## రోగులతో మాట్లాడి సేవలపై ఆరా.. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలుపై సమీక్ష

**గుమ్మడిదల, జూలై 28 (నేటి ప్రస్థానం):** గుమ్మడిదల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ లలితాదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలతో పాటు ఆయా సేవలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. రికార్డుల నిర్వహణ, వైద్య సేవల తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా ప్రసవ సేవలు, గర్భిణులకు అందుతున్న వైద్య సదుపాయాలు, మాతా శిశు సంక్షేమ కార్యక్రమాల అమలుపై ఆరా తీశారు. అలాగే రోజువారీ బహిర్గత రోగుల సేవలపై సమీక్ష నిర్వహించారు. టీ-హబ్ ద్వారా నిర్వహిస్తున్న ప్రయోగశాల పరీక్షలు, వాటి ద్వారా ప్రజలకు అందుతున్న సేవలను కూడా పరిశీలించారు. ప్రజలకు ఆరోగ్య సేవలు పూర్తిస్థాయిలో అందేలా వైద్య సిబ్బంది మరింత కృషి చేయాలని డాక్టర్ లలితాదేవి సూచించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల సేవలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



సంగారెడ్డి జిల్లా ఆరోగ్య సేవలలో తెలంగాణ రాష్ట్రంలో ముందంజలో కొనసాగేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మాతా శిశు సంక్షేమ కార్యక్రమాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశంలో ముందంజలో ఉండటానికి ఆరోగ్య సిబ్బంది చేస్తున్న కృషి కీలకమని పేర్కొన్నారు. ఈ తనిఖీలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ మధుకర్‌తో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# మేడ్చల్‌లో డ్రైనేజీ సమస్యలు, బస్ డిపోలో చెత్త పేరుకుపోవడంపై వెంటనే చర్యలు తీసుకోవాలి





**జల్లి శైలజ హరినాథ్:** మేడ్చల్, జూలై 28: (నేటి ప్రస్థానం) మేడ్చల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో పలు కాలనీలు, కిష్టాపూర్ రోడ్డు, బస్ డిపో ప్రాంగణాన్ని సందర్శించి ప్రజా సమస్యలను పరిశీలించారు. కాలనీల్లో డ్రైనేజీ నీరు రోడ్లపైకి పొంగిపొర్లుతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మురుగునీటి కారణంగా దోమలు, దుర్వాసన, అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని ఆమె అన్నారు. డ్రైనేజీ వ్యవస్థను వెంటనే మెరుగుపరచి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.బస్ డిపో ప్రాంగణంలో మురికి, చెత్త పెద్దఎత్తున పేరుకుపోయి ప్రయాణికులు, సిబ్బంది తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు. ఈ విషయంపై పలుమార్లు డిపో మేనేజర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు, మొక్కల నాటే కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ సహకారం అందడం లేదని, ఇంతటి అపరిశుభ్ర పరిస్థితులను నిర్లక్ష్యం చేయడం శోచనీయమని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వెంటనే చెత్తను తొలగించి పరిశుభ్ర వాతావరణాన్ని కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ కోశాధికారి లవంగ శ్రీకాంత్, మేడ్చల్ మున్సిపాలిటీ బీజేపీ ప్రధాన కార్యదర్శి కానుకంటి వంశీ విజయ్ వంజరి, ఉపాధ్యక్షులు మైసరి రాజు వంజరి, కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, నాయకులు బొజ్జ వంశీ రెడ్డి, ఎన్.ఎస్. గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ సర్కిల్, ఎల్లంపేట మున్సిపాలిటీలో SIR కార్యక్రమంలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్






మేడ్చల్ 28 (నేటి ప్రస్థానం) ఈరోజు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ సర్కిల్ మరియు ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ూ×=) కార్యక్రమంలో మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (DCC) అధ్యక్షులు శ్రీ తోటకూర వజ్రేష్ యాదవ్ గారు, మడ్చల్ నియోజకవర్గం ంఱతీ ఇంచార్జ్ గజ్జల కాంతం గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుండ్ల పోచంపల్లి, రాయిలాపూర్, గిర్మాపూర్, మేడ్చల్, కిష్టాపూర్, పూడూర్ డివిజన్ పరిధిలోని అత్వెల్లి గ్రామం, అలాగే మేడ్చల్ పట్టణంలోని ఎన్‌జీఓస్ కాలనీ మరియు రాజ బొల్లారం తాండ ప్రాంతాల్లో SIR కార్యక్రమాన్ని పరిశీలించి, బూత్ లెవల్ ఏజెంట్లు (BLA\T), పార్టీ నాయకులు, కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా పనిచేయాలని, ఎవరూ ఓటు హక్కును కోల్పోకుండా ఇంటింటికీ వెళ్లి పూర్తి స్థాయిలో ధృవీకరణ చేపట్టాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి SIR కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు బాలు రెడ్డి,జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు రవి ముదిరాజ్,డిసిసి ప్రధాన కార్యదర్శి బీపీటీ రాజు,గుండ్ల పోచంపల్లి డివిజన్ అధ్యక్షుడు సురేందర్ ముదిరాజ్, మేడ్చల్ డివిజన్ అధ్యక్షులు చాప రాజు, కిష్టాపూర్ డివిజన్ అధ్యక్షులు మల్లేష్ గౌడ్,ఎల్లం పేట్ మున్సిపాలిటీ అధ్యక్షులు విగ్నేశ్వరే రెడ్డి,మాజీ మేడ్చల్ టౌన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,మాజీ మేడ్చల్ మండల్ అధ్యక్షులు రమణ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



# ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి






**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు**

**లక్షెటిపేట, జూలై 28:** ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ పురోగతిపై మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్‌పర్సన్, బూత్ స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాట్లాడుతూ ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని, ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ లో ఎటువంటి లోపాలు, వ్యత్యాసాలు ఉన్నా వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా, భూ భారతి దరఖాస్తులను రికార్డులను అనుసరించి, క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అనంతరం మందమర్రి మండలంలోని అందుగులపేటలో గల వాసవి పీబీఆర్ఎం రైస్ మిల్లు, లక్ష్మీ గణపతి పీబీఆర్ఎం రైస్ మిల్లులను సందర్శించి పెండింగ్ సీఎంఆర్ (కస్టమ్ మిల్డ్ రైస్) అంశంపై సమీక్షించారు. మిల్లర్లతో మాట్లాడి పెండింగ్‌లో ఉన్న సీఎంఆర్‌ను వెంటనే పూర్తి చేసి ప్రభుత్వానికి సకాలంలో అప్పగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట తహసిల్దార్ దిలీప్ కుమార్, సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

# జిన్నారం వారాంతపు అంగడిని మార్చొద్దు

## మున్సిపల్ చైర్మన్, కమిషనర్‌కు వర్తక సంఘం మెమోరండం



**జిన్నారం, జూలై 28:** జిన్నారం మున్సిపల్ కేంద్రంలో ప్రతి బుధవారం నిర్వహించే వారాంతపు అంగడిని (సంత) యథాతథంగా కొనసాగించాలని కోరుతూ జిన్నారం వర్తక సంఘం సభ్యులు మున్సిపల్ చైర్మన్ జనార్దన్, మున్సిపల్ కమిషనర్ నరేందర్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వర్తక సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, వారానికి ఒక్కసారి జరిగే అంగడిని మరో ప్రాంతానికి మార్చితే తమ వ్యాపారాలు తీవ్రంగా దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే జిన్నారం మండలం నుంచి గుమ్మడిదల మండలం విడిపోవడంతో అనేక గ్రామాల్లో కొత్త అంగడులు ఏర్పడి జిన్నారంలోని వ్యాపారాలు తగ్గుముఖం పట్టాయని తెలిపారు. అంతేకాకుండా, చాలా మంది వ్యాపారులు సొంత దుకాణాలు లేక అద్దె భవనాల్లోనే వ్యాపారాలు నిర్వహిస్తున్నారని, వ్యాపారం తగ్గితే అద్దెలు చెల్లించడం కూడా కష్టసాధ్యమవుతుందని చెప్పారు. ప్రస్తుతం కొనసాగుతున్న అంగడిని మార్చకుండా యథావిధిగా కొనసాగించాలని వారు విజ్ఞప్తి చేశారు. వినతిపత్రంపై స్పందించిన జిన్నారం మున్సిపల్ చైర్మన్ నకిర్తి జనార్ధన్, మున్సిపల్ కమిషనర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.... వ్యాపారుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని కొద్దిపాటి మార్పులతోనే వారాంతపు అంగడిని కొనసాగించేలా చర్యలు తీసుకుంటామని, వ్యాపారుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం సభ్యులు వెంకటేష్ గౌడ్, నిరంజన్ రెడ్డి, మార్వాడి సురేందర్, నవీన్ రెడ్డి, ఫణి భూషణ్ గుప్తా, బాలగౌడ్, రాజ్‌కుమార్, రాజు గౌడ్, మొబైల్ చిన్న, హరి, సతీష్, శ్రవణ్‌తో పాటు గ్రామస్తులు శ్రీనివాస్ గౌడ్, శ్రీధర్ గౌడ్, బ్రహ్మేందర్ గౌడ్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# పటాన్ చెరువు మండలం క్యాసారంలో బీజేపీలో భారీ చేరికలు

### జెండా ఆవిష్కరణ చేసి పార్టీ కార్యాలయ ప్రారంభం

### పార్టీ బలోపేతానికి కృషి చేయాలని గోదావరి అంజిరెడ్డి పిలుపు

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలంలోని క్యాసారం గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది. ఈ సందర్భంగా పలువురు మహిళలు, యువకులు బీజేపీలో చేరగా, వారికి పార్టీ కండువాలు కప్పి ఘనంగా ఆహ్వానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గోదావరి అంజిరెడ్డి నూతనంగా పార్టీలో చేరిన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం క్యాసారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన బీజేపీ పార్టీ కార్యాలయాన్ని గోదావరి అంజిరెడ్డి ప్రారంభించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఆవిష్కరించి, మాట్లాడుతూ... పార్టీ విజయానికి కార్యకర్తలే బలమని, గ్రామస్థాయిలో పార్టీని మరింత విస్తరించేందుకు ప్రతి ఒక్కరూ సమిష్టిగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, రవీందర్, క్యాసారం గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు మాణిక్ రెడ్డి, సుధాకర్, నర్సింహా గౌడ్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.





# ప్రజా సమస్యలపై తక్షణ స్పందన.. సొంత నిధులతో రోడ్డు మరమ్మతులు

### శివానగర్--కంజర్ల ప్రధాన రహదారిపై గుంతల పూడ్చివేతకు కౌన్సిలర్ పూజారి ప్రమోదరాజు చొరవ

### శాశ్వత రహదారి నిర్మాణానికి ఎమ్మెల్యే దృష్టికి సమస్య తీసుకెళ్తామని హామీ

**జిన్నారం మున్సిపాలిటీ:** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలోని జిన్నారం మున్సిపాలిటీ పరిధిలో శివానగర్ నుంచి కంజర్ల చౌరస్తా వరకు ఉన్న ప్రధాన రహదారి పూర్తిగా గుంతలమయంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోజువారీగా ఉద్యోగులు, విద్యార్థులు, రైతులు, అత్యవసర సేవలకు వెళ్లే వాహనదారులు ప్రమాదాల భయంతో ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ సమస్యను గుర్తించిన శివానగర్--రాళ్లకత్వ వార్డు కౌన్సిలర్ పూజారి ప్రమోదరాజు ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వెంటనే స్పందించారు. ప్రభుత్వ నిధుల కోసం ఎదురుచూడకుండా తన సొంత నిధులతో జేసీబీలు, టిప్పర్లను ఏర్పాటు చేసి రహదారిపై ఉన్న ప్రమాదకర గుంతలను పూడ్చించే పనులను చేపట్టారు. దీంతో రహదారిపై రాకపోకలు కొంత మేరకు సులభతరమయ్యాయి. ఈ సందర్భంగా కౌన్సిలర్ పూజారి ప్రమోదరాజు మాట్లాడుతూ, ప్రజల భద్రతే తమకు ముఖ్యమని, అందుకే తక్షణ చర్యగా సొంత నిధులతో మరమ్మతులు చేపట్టామని తెలిపారు. అయితే ఇది తాత్కాలిక పరిష్కారమేనని, శాశ్వతంగా నాణ్యమైన రహదారి నిర్మాణం కోసం స్థానిక ఎమ్మెల్యే దృష్టికి సమస్యను తీసుకెళ్లి, ఆర్ అండ్ బి అధికారులతో చర్చించి త్వరలోనే కొత్త రహదారి నిర్మించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కౌన్సిలర్ చేపట్టిన చర్యలను స్థానికులు అభినందించారు. ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే స్పందించే ప్రజాప్రతినిధులు సమాజానికి అవసరమని పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం కూడా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానికులు శ్రీకాంత్ గౌడ్, మహేష్ గౌడ్, నరసింహులు, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఓటు హక్కు పరిరక్షణకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలి

### జిన్నారం మున్సిపల్ కేంద్రంలో ఎస్ ఐ ఆర్ ఫారాల నమోదు కార్యక్రమం

### ఎనగండ్ల నరేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**జిన్నారం మున్సిపాలిటీ,జులై 28.:** సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపల్ కేంద్రంలో భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం కొనసాగుతోంది. ఈ సందర్భంగా అర్హులైన ప్రతి ఓటరు తమ ఓటు హక్కును తప్పనిసరిగా ధ్రువీకరించుకోవాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. పటాన్‌చెరు కాంగ్రెస్ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ నాయకుల ఆదేశాల మేరకు జిన్నారం మున్సిపల్ కేంద్రంలోని 36, 37, 38 బూత్‌లలో బీఎల్ఏ యనగండ్ల నరేందర్ ఆధ్వర్యంలో బీఎల్ఓ అధికారులతో కలిసి ఎస్ఐఆర్ ఫారాలను నింపించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యనగండ్ల నరేందర్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవడం లేదా ధ్రువీకరించుకోవడం ద్వారా తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని సూచించారు. ఓటరు జాబితా సవరణలో ప్రజలు బీఎల్ఓ అధికారులకు సహకరించాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ప్రతి అర్హుడూ ఓటరు జాబితాలో ఉండేలా కృషి చేయాలని, ఓటు హక్కు వినియోగం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓ అధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, బూత్ స్థాయి ప్రతినిధులు, స్థానిక ఓటర్లు పాల్గొన్నారు.

# కల్లూరి సంజీవ చేతుల మీదుగా “హలో మాల... చలో నర్సాపూర్” పోస్టర్ ఆవిష్కరణ

### మాల మహానాడు ఆధ్వర్యంలో భారీ కార్యక్రమానికి ఏర్పాట్లు



**నర్సాపూర్, జూలై 28 :** జాతీయ మాలమానాడు మెదక్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించనున్న “హలో మాల... చలో నర్సాపూర్” కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను మాల మహానాడు మెదక్ జిల్లా అధ్యక్షుడు కల్లూరి సంజీవ ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరించారు. కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిస్తూ నాయకులు పోస్టర్లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కల్లూరి సంజీవ మాట్లాడుతూ....మాల సమాజ హక్కుల పరిరక్షణ, విద్య, ఉపాధి, సామాజిక న్యాయం సాధన లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమాజ అభివృద్ధికి ఐక్యతే ప్రధాన బలమని పేర్కొంటూ, జిల్లా నలుమూలల నుంచి యువత, మహిళలు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మాల మహానాడు రాష్ట్ర నాయకత్వం సూచనల మేరకు కార్యక్రమానికి విస్తృత స్థాయిలో ఏర్పాట్లు కొనసాగుతున్నాయని, ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలు పాల్గొనేలా చర్యలు చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు: మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి ఉబంటు శివ, మెదక్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఆనంద్, చేగుంట సర్పంచ్, నర్సాపూర్ మండల అధ్యక్షుడు గొప్ప యాదగిరి, శివంపేట మండల కన్వీనర్ ఆకుల యాదగిరి, జేఎంఎం యూత్ ప్రెసిడెంట్ నరేష్, కుమార్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# హన్మయ్య నాయక్ తండాలో మద్య నిషేధానికి గ్రామసభలో తీర్మానం



సంగారెడ్డి జిల్లా, జూలై 27 : మండల పరిధిలోని లక్ష్మీసాగర్ (హన్మయ్య నాయక్ తండా) గ్రామపంచాయతీ సర్పంచ్ కవిత సేనాపతి ఆధ్వర్యంలో సోమవారం గ్రామసభ నిర్వహించారు. గ్రామసభలో తండాలో మద్యం వల్ల కుటుంబాలు, యువత, సమాజంపై పడుతున్న దుష్ప్రభావాలపై గ్రామస్తులు చర్చించారు. అనంతరం గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువకులు ఏకగ్రీవంగా తండాలో మద్యం అమ్మకాలు, వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని తీర్మానించారు. ఈ సందర్భంగా మద్య నిషేధానికి గ్రామస్థులందరూ సహకరించాలని, గ్రామాన్ని మద్య రహిత తండాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.. మద్యం నిషేధంపై గ్రామస్తులు కలిసి తీర్మానం చేసి సర్పంచ్ కవిత సేనాపతి, అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కవిత సేనాపతి, ఉప సర్పంచ్ గణేష్ , వార్డ్ సభ్యులు , గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, నాయకులు పాల్గొన్నారు...

నేటి ప్రస్థానం
తెలుగు దినపత్రిక

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**మైనర్ లు వాహనాలు నడపరాదు.**

**ప్రతి విద్యార్థి ట్రాఫిక్ సేఫ్టీ అంబాసిడర్ గా మారాలి.**

**ఏసిపి శంకర్ రాజు**






**అల్లాదుర్గం** రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని, ప్రమాదాలు నివారణకు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని మల్కాజిగిరి కమిషనరేట్ ట్రాఫిక్ త్రిముల్ఘెరీ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జి. శంకర్ రాజు అన్నారు. మంగళవారం అల్లాదుర్గ్ మండల పరిధిలోని, ముస్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన "అరైవ్ అలైవ్" ట్రాఫిక్ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. విద్యార్థులు ఫుట్‌పాత్‌లపై నడవడం, జీబ్రా క్రాసింగ్‌ల ద్వారా మాత్రమే రోడ్లు దాటడం, ట్రాఫిక్ సంకేతాలను పాటించడం, రోడ్లపై అప్రమత్తంగా ఉండడం, చట్టబద్ధమైన వయస్సు రాకముందు వాహనాలు నడపకూడదని సూచించారు. అదేవిధంగా తమ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించేలా, నాలుగు చక్రాల వాహనాల్లో సీటు బెల్ట్ వినియోగించేలా, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించకుండా, మద్యం సేవించి వాహనాలు నడపకుండా అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి విద్యార్థి "ట్రాఫిక్ సేఫ్టీ అంబాసిడర్"గా మారి కుటుంబ సభ్యులు, స్నేహితులు కు మరియు సమాజంలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రమేష్, ఉపాధ్యాయులు ఆంజనేయులు, దీన, శ్రీకాంత్, సంతోష్ ,రాజరత్నం, తో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జలసిరిపై గ్రామ సభ



**అల్లాదుర్గం :** జల సిరి కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని అప్పాజీపల్లి గ్రామంలో సర్పంచ్ గందలి రవికుమార్ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. సందర్భంగా భూగర్భ భూగర్భ జలాలు పెంపొందించడం కోసం, ఊట కుంటలు, బోరుబావిలా రీఛార్జ్ ఫీట్లు ,ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ సోఫిట్ ఫారం ఫామ్ లు కు సంబంధించిన దానిపై చర్చించి కొన్ని వర్కులను ఐడెంటిఫై చేసి వాటిని గ్రామ సభలో తీర్మానం చేశారు.. ఈ కార్యక్రమంలో పోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్ ఏపీవో సుధాకర్ , కార్యదర్శి నవీన్ , వివో లీడర్ శోభ , అంగన్వాడి టీచర్లు మంజుల ,మహేశ్వరి, శోభ వార్డు సభ్యులు పోచయ్య సాయిలు, బేతయ్య రాములు ,అశ్విని, సరస్వతి తదితరులు పాల్గొన్నారు .

# జలసిరితో భూగర్భ జలాల పెంపే లక్ష్యం: అదనపు కలెక్టర్ భాస్కర్ రావు






**ఆలేరు, జూలై :** జల సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు పిలుపునిచ్చారు. మంగళవారం ఆలేరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జలసిరి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎల్‌నినో ప్రభావాన్ని తగ్గించి భూగర్భ జలాలను పెంపొందించేం దుకు రాష్ట్ర ప్రభుత్వం "ప్రతి ఇంటికి ఇంకుడు గుంత -- ప్రతి రైతుకు పంటకుంట -- ప్రతి ఊరికి ఊటకుంట" అనే లక్ష్యంతో జలసిరి కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. మండలంలోని ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు, ప్రతి రైతు పొలంలో పంటకుంటలు నిర్మించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అలాగే బోర్‌వెల్ రీచార్జ్ పిట్స్, కమ్యూనిటీ సోక్ పిట్స్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని సర్పంచులను కోరారు. మహిళా సంఘాల సభ్యులు తమ ఇళ్లలో, వ్యవసాయ పొలాల్లో ఇంకుడు గుంతలు, పంటకుంటలు నిర్మించుకోవడం ద్వారా జల సంరక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ సందర్భంగా ఘన వ్యర్థాల నిర్వహణ--2026 నిబంధనలు, సూర్య ఘర్ యోజన ద్వారా అందుబాటులో ఉన్న సౌర విద్యుత్ అవకాశాలపై అ ధి కా ర ు ల క ు , ( వ జా ( వ తి ని ధ ు ల క ు అవగాహనకల్పించారు. గ్రామాల్లో ఈపథకాలను సమర్ధవంతంగా అమలు చేసి పర్యావరణపరిరక్షణతో పాటువిద్యుత్‌ఆదా సాధించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటరమణారెడ్డి, ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్, ఎంపీవో అనురాధ, సర్పంచులు జూకంటి అనిల్, కుమారస్వామి, పసుల సతీష్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ మహిళా సంఘాల బుక్‌కీపర్లు, వివిధ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.

# వరి సాగుకు ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన



అల్లాదుర్గం అల్లాదుర్గం. మండల పరిధిలోని గడి పెద్దాపూర్ రైతు వేదికలో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వరి సాగుకు ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రాజేష్ కుమార్ మాట్లాడుతూ, నీటి లభ్యత తగ్గుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు అధిక నీటి అవసరమున్న వరికి బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. మొక్కజొన్న, జొన్న, సజ్జ, రాగులు, కంది, నువ్వులు, కూరగాయలు ఆకుకూరలు వంటి పంటలను ప్రాంతానుకూలంగా ఎంపిక చేసుకోవాలని తెలిపారు. రైతులు మార్కెట్ డిమాండ్, నేల స్వభావం, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. అలాగే సమతుల్య ఎరువుల వినియోగం, నేల పరీక్షల ఆధారంగా పోషకాల నిర్వహణ, నీటి సంరక్షణ పద్ధతులు, వర్షపు నీటి వినియోగం మరియు సమగ్ర పురుగు--వ్యాధి యాజమాన్యాన్ని పాటించడం ద్వారా సాగు ఖర్చులు తగ్గించి అధిక లాభాలు పొందవచ్చని వివరించారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారులు మరియు శాస్త్రవేత్తల సూచనలను పాటించి తమ ప్రాంతానికి అనుకూలమైన ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు విఠల్ రావు, నవనీత , రైతులు తదితరులు పాల్గొన్నారు.


# వరంగల్ పోచమ్మ మైదానం బహిరంగ సభకు తరలిన ఆలేరు రైతు కూలీ సంఘం....



**ఆలేరు జూలై 28:** ఆలేరు తెలంగాణ రైతు కూలీ సంఘం (సీ×ఖీఖ-చీజుఔ) ఆధ్వర్యంలో మంగళవారం వరంగల్ లోని చారిత్రాత్మక పోచమ్మ మైదానంలో నిర్వహిస్తున్న మహా బహిరంగ సభను జయప్రదం చేయడానికి యాదాద్రి భువనగిరి జిల్లా నుండి భారీ సంఖ్యలో రైతు కూలీలు, నాయకులు తరలివెళ్లారు. మంగళవారం ఉదయం ఆలేరు పట్టణ కేంద్రం నుండి తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కిమిడి ఉప్పలయ్య ఆధ్వర్యంలో ఈ బృందం వరంగల్ కు బయలుదేరింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కిమిడి ఉప్పలయ్య మాట్లాడుతూ తెలంగాణలో రైతు కూలీల బతుకులు రోజురోజుకూ దుర్భరంగా మారుతున్నాయి. కౌలు రైతులకు గుర్తింపు లేదు, వ్యవసాయ కూలీలకు ఏడాది పొడవునా పని దొరకడం లేదు, ఉపాధి హామీ పనులు సరిగా కల్పించడం లేదు, పోడు భూములకు పట్టాలు ఇవ్వడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తూ పేద రైతు కూలీలను పట్టించుకోవడం లేదు. ఈ సమస్యలపై ప్రభుత్వాలకు కనువిప్పు కలిగించడానికే వరంగల్ లో ఈ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశాం. మా న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు మా పోరాటం ఆగదు అని అన్నారు. ఈ బహిరంగ సభలో రైతు కూలీలకు 12 వేల పెన్షన్, ఇంటి స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, ఉపాధి హామీని 200 రోజులకు పెంచి రూ.600 కూలీ ఇవ్వాలనే ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు బుజ్జ పాండు, నమిలి అంజిబాబు, రాంబాబు, మహేందర్, సత్తయ్య, రవి, భరత్, మహేందర్ తో పాటు మహిళా సంఘం నాయకురాళ్లు నిర్మల, బుజ్జమ్మ, లక్ష్మి, రాజమ్మ, అమ్ములు, రశ్మిత తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలు చేస్తూ వరంగల్ సభకు తరలివెళ్లారు.

# నేడు గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహిద్దాం

**సాయిబాబా దేవాలయ చైర్మన్ బొట్ల పరమేశ్వర్....**






**ఆలేరు జూలై 28 :** గురు పౌర్ణమి మహోత్సవాన్ని పురస్కరించుకుని జూలై 29న బుధవారం ఆలేరు పట్టణంలోని శ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు, భజనలు, హారతులు, అన్నదాన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ బొట్ల పరమేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గురు పౌర్ణమి రోజున సద్గురు శ్రీ షిర్డీ సాయిబాబా ఆశీస్సులు పొందేందుకు భక్తులందరూ కుటుంబ సమేతంగా దేవాలయానికి విచ్చేసి ప్రత్యేక పూజల్లో పాల్గొనాలని కోరారు. సాయిబాబా ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు చేకూరాలని ఆకాంక్షించారు. ఉదయం నుంచి రాత్రి వరకు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించబడతాయని, భక్తులకు తీర్థప్రసాదాలు, మహాప్రసాదం అందజేయనున్నట్లు తెలిపారు. గురు పౌర్ణమి సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే ఆలయానికి విచ్చేసే భక్తులందరూ సాయిబాబా దర్శనం చేసుకుని ప్రత్యేక హారతి, పూజా కార్యక్రమాల్లో పాల్గొని బాబా కృపకు పాత్రులు కావాలని కోరారు. భక్తుల సౌకర్యార్థం దేవాలయ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చైర్మన్ బొట్ల పరమేశ్వర్ తెలిపారు..

# కూరగాయల అలంకరణ తో మంకాలమ్మకు ప్రత్యేక పూజలు....

**భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం......**



మాదాపూం: గుట్టల బేగంపేట్ లో ని ప్రసిద్ధ శ్రీ మంకాలమ్మ దేవాలయంలో మంగళవారం ఆషాడ మాస ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రతి మంగళవారం అమ్మవారికి కూరగాయలతో ప్రత్యేక అలంకరణ చేయడం ఇక్కడి ఆనవాయితీ. ఇందులో భాగంగా ఈ ఏడాది కూడా టమాటా, వంకాయ, బీరకాయ, దొండకాయ, బెండకాయ తదితర వివిధ రకాల కూరగాయలతో అమ్మవారి విగ్రహాన్ని అందంగా అలంకరించారు. ఆలయ కమిటీ సభ్యులు ఎం. గోపాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కూరగాయల అలంకరణ చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు, నిర్వహించి భక్తులకు ప్రసాద వితరణ అందజేశారు . ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ఆషాడ మాసంలో చేసే ఈ ప్రత్యేక పూజలతో భక్తుల కోరికలు నెరవేరుతాయని, ప్రతి ఏటా ఇదే తరహాలో పూజలు నిర్వహిస్తామని తెలిపారు.



## కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక: తొలి ఆరు నెలల్లో..

కేంద్ర ప్రభుత్వం వచ్చే ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల కాలానికి (2026--27 ఏప్రిల్-సెప్టెంబర్) రూ.8 లక్షల కోట్ల రుణాలను మార్కెట్ నుంచి సమీకరించే ప్రణాళికతో ఉంది. ఆదాయం లోటును పూడ్చుకునేందుకు డేటెడ్ సెక్యూరిటీల జారీ ద్వారా ఈ మేరకు నిధులను సమకూర్చుకోనుంది. 2026--27 ఆర్థిక సంవత్సరంలో రూ.17.20 లక్షల కోట్లను మార్కెట్ నుంచి నిధుల రూపంలో సమకూర్చుకోవాలన్న లక్ష్యాన్ని ప్రభుత్వం బడ్జెట్‌లో పేర్కొంది. బడ్జెట్ సమర్పణ అనంతరం, ప్రభుత్వ సెక్యూరిటీల (జీసెక్) మార్పిడి ప్రక్రియలు నిర్వహించడంతో స్థూల మార్కెట్ రుణాలు రూ. 16.09 లక్షల కోట్లకు తగ్గాయని తెలిపింది. "రూ.16.09 లక్షల కోట్లకు గాను రూ.8.20 లక్షల కోట్లను (మొత్తం లక్ష్యంలో 51%) మొదటి ఆరు నెలల్లో డేటెడ్ సెక్యూరిటీల ద్వారా సమీకరించనున్నాం.ఇందులో రూ.15,000 కోట్లు సావరీన్ గ్రీన్ బాండ్ల జారీ కూడా ఉంటుంది. 2026--27లో వాస్తవ ద్రవ్యలోటు రూ.16.9 లక్షల కోట్లుగా ఉంటుంది. ఈ లోటును భర్తీ చేసుకునేందుకు డేటెడ్ సెక్యూరిటీల జారీ ద్వారా మార్కెట్ నుంచి నికర రుణ సమీకరణ రూ.11.7 లక్షల కోట్లుగా ఉంటుంది. మిగిలిన మొత్తం చిన్న మొత్తాల పొదుపు నిధులు, ఇతర వనరుల రూపంలో సమకూర్చుకోనున్నాం" అని ఆర్థిక శాఖ తెలిపింది.

## ఇక మేడిన్ ఇండియా సీసీ కెమెరాలదే రాజ్యం!



న్యూఢిల్లీ: దిగుమతి చేసుకున్న, సర్టిఫై చేయని యూనిట్లపై నిషేధంతో సీసీటీవీ కంపెనీలు ఏప్రిల్ దేశీయంగా తయారు చేసిన ఉత్పత్తుల విక్రయాలను ప్రారంభించాయి. హిక్‌విజన్, టీపీ--లింక్‌లాంటి చైనీస్ సీసీటీవీ కంపెనీలపై దీనితో ప్రభావం పడిందని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. స్టాండర్డైజేషన్ టెస్టింగ్, క్వాలిటీ సర్టిఫికేషన్ (ఎస్‌టీక్యూసీ) నిబంధనల అమలుతో సర్వైలెన్స్ పరిశ్రమ స్వరూపం మారినట్లు సీపీ ప్లస్ బ్రాండ్ సీసీటీవీలను తయారు చేసే ఆదిత్య ఇన్ఫోటెక్ వెల్లడించింది. ఎస్‌టీక్యూసీ లేని సీసీటీవీ యూనిట్ల విక్రయాన్ని 2025 ఏప్రిల్ 9 నుంచి కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ నిషేధించింది. అయితే అప్పటికే దిగుమతి చేసుకున్న ఉత్పత్తులను విక్రయించుకునేందుకు ఈ ఏడాది మార్చి 31 వరకు వీలు కల్పించింది. దీనితో పలు సంస్థలు దేశీయంగా ఉత్పత్తిపై మరింత దృష్టి సారించాయి.

## టఫే ట్రాక్టర్లకు డిమాండ్




న్యూఢిల్లీ, ఏప్రిల్ 3 : ట్రాక్టర్లు, వ్యవసాయ ఉత్పత్తుల తయారీ సంస్థ టఫే ట్రాక్టర్లకు ఎనలేని డిమాండ్ నెలకొన్నది. గడిచిన ఆర్థిక సంవత్సరంలో 2,14,961 యూనిట్ల వాహనాలు అమ్ముడయ్యాయి. కిందటేడాది 1,74,785 యూనిట్ల వాహనాలను విక్రయించింది. కంపెనీ చరిత్రలో ఒక నెలలో ఇంతటి స్థాయిలో పుంజుకోవడం విశేషమని కంపెనీ వైస్ చైర్మన్ లక్ష్మి వేణు తెలిపారు. జీఎస్టీని తగ్గించడంతో వ్యవసాయ రంగం రాణించడం కలిసొచ్చింది.

## బీఎఫ్ఎస్ఐలో నకిలీల బాగోతం




న్యూఢిల్లీ: బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా (బీఎఫ్ఎస్ఐ) రంగంలో ఉద్యోగార్థులు దాఖలు చేసే ప్రతి 10 దరఖాస్తుల్లో ఒకటికిపైగా తప్పుడు సమాచారంతోనే ఉంటున్నాయని ఓ తాజా నివేదికలో తేలింది. వేతనం, అనుభవం, గత సంస్థల నుంచి ఎందుకు బయటకు వచ్చారు? వంటి వివరాల్లో దరఖాస్తుదారులు అసలు నిజం చెప్పట్లేదని బిజినెస్ ఇంటెలిజెన్స్ సంస్థ ఆథ్‌బ్రిడ్జ్ తమ రిపోర్టులో పేర్కొన్నది.గత ఆర్థిక సంవత్సరం (2025-26) ప్రథమార్ధం (ఏప్రిల్-సెప్టెంబర్)లో నకిలీ సర్టిఫికెట్లు, డిగ్రీలతోపాటు యూజీసీ బ్లాక్‌లిస్ట్‌లో పెట్టిన ఇన్‌స్టిట్యూషన్లను పేర్కొనడం సర్వసాధారణంగా కనిపించిందంటూ 'వర్క్‌ఫోర్స్ ఫ్రాడ్ ఫైల్స్' పేరిట రూపొందించిన ఈ నివేదిక స్పష్టం చేసింది. కాగా, ఇన్-హౌస్ వెరిఫికేషన్ ప్లాట్‌ఫామ్‌ను వినియోగించి గత ఏడాది ఏప్రిల్-సెప్టెంబర్ మధ్య లక్షలాది వైట్ కాలర్, గిగ్ వర్కర్స్ డాటాను పరిశీలించామని ఆథ్‌బ్రిడ్జ్ వ్యవస్థాపక సీఈవో అజయ్ ట్రెహాన్ ఈ సందర్భంగా వెల్లడించారు

# ఎలక్ట్రిక్ 2వీలర్స్ స్పీడ్

**అమ్మకాలుఏ 13.5 లక్షలు**
**టాప్ ర్యాంక్‌లో టీవీఎస్**
**బజాజ్ ఆటో, ఏథర్ సైతం**




ద్విచక్ర ఎలక్ట్రిక్ వాహన(ఈవీ) అమ్మకాలు గత ఆర్థిక సంవత్సరంలో ఒక్కసారిగా స్పీడందుకున్నాయి. ఇందుకు ద్విచక్ర వాహన దిగ్గజాలకుతోడు ఏథర్ ఎనర్జీ తదితర కంపెనీలు ఈవీ 2వీలర్స్ ఉత్పత్తిలోకి ప్రవేశించడం దోహదపడుతోంది. వెరసి రెండు రోజులు తక్కువగా 2025--26లో ద్విచక్ర ఈవీ అమ్మకాలు 17 శాతంపైగా జంప్ చేశాయి. 13.5 లక్షల యూనిట్లను అధిగమించాయి. ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలకు కొద్ది రోజులుగా డిమాండ్ పెరుగుతోంది. ఇందుకు దేశీ ద్విచక్ర వాహన రంగ దిగ్గజాలు బజాజ్ ఆటో, టీవీఎస్, హీరో మోటోలకు తోడు ఏథర్ ఎనర్జీ, ఓలా ఎలక్ట్రిక్ తదితర కంపెనీలు జత కలవడం పరిశ్రమకు జోష్ నిస్తున్నట్లు ఆటో రంగ నిపుణులు పేర్కొన్నారు. పెరుగుతున్న డిమాండుకుతోడు పోటీ తీవ్రత నేపథ్యంలో 2వీలర్ కంపెనీలు సైతం మరిన్ని సౌకర్యాలు, సాంకేతికతలతో విభిన్న మోడళ్లను ప్రవేశపెట్టడం ద్వారా వినియోగదారులను ఆకట్టుకుంటున్నాయి. వెరసి గతేడాది (2025 ఏప్రిల్ 1--2026 మార్చి 29) ద్విచక్ర ఈవీ కంపెనీలు ఉమ్మడిగా 13.5 లక్షల యూనిట్లను విక్రయించాయి. ఇది అంతక్రితం ఏడాది (2024--25)తో పోలిస్తే 17.3% వృద్ధికాగా.. 15 లక్షల యూనిట్ల విక్రయ మైలురాయిని అందుకునే వీలున్నట్లు ఆటో రంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. గతేడాది 11 లక్షల యూనిట్ల విక్రయాలు నమోదయ్యాయి.

**రేసుకు సై..**

ద్విచక్ర ఈవీలలో టీవీఎస్ మోటార్ 3.3 లక్షల వాహన అమ్మకాలతో టాప్ చెయిర్‌ను అందుకుంది. తద్వారా 3 లక్షల వాహన అమ్మకాలను అధిగమించిన రెండో దిగ్గజంగా నిల్చింది. ఇప్పటికే ఈ రికార్డును సాధించిన ఓలా ఎలక్ట్రిక్ రేసులో వెనుకబడటం గమనార్హం!

స్కూటర్ల నుంచి మోటార్ సైకిళ్ల దిగ్గజంగా ఆవిర్భవించిన బజాజ్ ఆటో.. 'చేతక్' బ్రాండుతో ఈవీ ద్విచక్ర వాహనాలను విక్రయిస్తున్న సంగతి తెలిసిందే. తద్వారా రేసులో ముందుకొస్తోంది. ఈ ఏడాది ఇప్పటివరకూ రిటైల్‌గా 2.76 లక్షల వాహనాలను విక్రయించి రెండో ర్యాంకును అందుకుంది. ఇక పూర్తి ఈవీ కంపెనీ ఏథర్ ఎనర్జీ సైతం పటిష్ట మోడళ్లతో పోటీ పడుతోంది. ఐక్యూబ్ మోడల్ ద్వారా ఎలక్ట్రిక్ 2వీలర్ అమ్మకాలలో టాప్‌లో నిలిచిన టీవీఎస్ మోటార్ వార్షికంగా 39 శాతం పురోగతిని సాధించింది. తద్వారా 3 లక్షల వాహన విక్రయాల మార్క్‌ను అందుకుంది. ఇక హీరో మోటో.. 'విడా' బ్రాండ్ అమ్మకాలు ఏకంగా 184 శాతం జంప్‌చేశాయి. రిట్జా బ్రాండ్‌తో ఏథర్ ఎనర్జీ సైతం 75 శాతం వృద్ధిని అందుకుంది. మొత్తం ఈవీ 2వీలర్ అమ్మకాలలో ఐక్యూబ్, చేతక్, రిట్జా ఉమ్మడిగా దాదాపు 70 శాతం వాటా ఆక్రమిస్తున్నాయి. వీటితో హీరో మోటోను సైతం కలుపుకుంటే వినియోగదారులు పంపిణీ, సరఫరా నెట్‌వర్క్, సర?వసింగ్ సౌకర్యాలు, బ్రాండ్ తదితరాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు పరిశ్రమ నిపుణులు పేర్కొంటున్నారు. అయితే ప్రధాన కంపెనీలతో పోటీ, ఇతర సవాళ్ల కారణంగా మరోపక్క వోలా ఎలక్ట్రిక్ విక్రయాలు 53 శాతం పడిపోయాయి. గ్రీవ్స్ ఎలక్ట్రిక్ మొబిలిటీ(యాంపియర్), హోండా, రివర్ మొబిలిటీ, బిగౌస్ తదితర కంపెనీలు సైతం అమ్మకాలు వేగంగా పెంచుకుంటుండటం గమనార్హం. కాగా.. రేటింగ్స్ దిగ్గజం క్రిసిల్ అంచనాల ప్రకారం ఈవీ 2వీలర్ అమ్మకాల పరిమాణం కొత్త ఏడాది(2026--27)లోనూ 20 శాతంపైగా పుంజుకోనుంది. మొత్తం అమ్మకాలు 18 లక్షల యూనిట్లకు చేరుకునే అవకాశముంది.



## పెరిగిన మహీంద్రా కార్ల ధరలు

దేశీయ వాహన తయారీ దిగ్గజం.. మహీంద్రా అండ్ మహీంద్రా ఎస్‌యూవీ, కమర్షియల్ వాహనాల ధరలను పెంచుతున్నట్లు ప్రకటించింది. కొత్త ధరలు ఏప్రిల్ 6 నుంచి అమల్లోకి రానున్నట్లు సంస్థ వెల్లడించింది. ధరలు గరిష్టంగా 2.5 శాతం వరకు పెరగనుండగా, అన్ని వాహనాలపై సగటున 1.6 శాతం పెరుగుదల ఉంటుంది. పెరుగుతున్న ముడిసరుకుల ఖర్చులు, మొత్తం వ్యయాల మొదలైన కారణాల వల్లనే ధరల పెంపు జరిగిందని కార్ల తయారీ సంస్థ పేర్కొంది. దీంతో ఞఖఎ 3ఎక్స్ఓ ఈవీ, ఎక్స్ఈవీ 9ఎస్, బీఈ 6, ఎక్స్ఈవీ 9ఈ ఎలక్ట్రిక్ కార్ల ధరలు పెరగనున్నాయి. కొత్త ధరలో త్వరలోనే వెల్లడవుతాయి. థార్, స్కార్పియో ఎన్, ఎక్స్‌యూవీ 7ఎక్స్ఓ వంటి జనాదరణ పొందిన మోడళ్ల ధరలు 2.5% వరకు పెరగనున్నాయి. మహీంద్రా ఞఖఎ7ఞూ ధరల సవరణ మొదటి 40,000 బుకింగ్‌ల డెలివరీ తర్వాత జరుగుతుంది. ధరల పెరుగుదల జరిగినప్పటికీ.. కారు ఫీచర్లు లేదా మెకానికల్ స్పెసిఫికేషన్లలో ఎలాంటి మార్పులు ఉండవు.

## మారిన గ్రాట్యుటీ రూల్స్




న్యూఢిల్లీ: గ్రాట్యుటీ అర్హతలో కొత్త కార్మిక చట్టాలతో కీలక మార్పులే చోటుచేసుకున్నాయి. కేవలం ఏడాదిపాటు సర్వీస్ కొనసాగితే ఉద్యోగులు గ్రాట్యుటీకి అర్హులే. మునుపు ఇది కనీసం ఐదేండ్లుగా ఉన్నది. అయితే ఈ నిబంధన ఎప్పట్నుంచి వర్తిస్తుంది? అన్న సందిగ్ధం అంతటా నెలకొన్న నేపథ్యంలో కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ తమ ఎఫ్ఏక్యూ డాక్యుమెంట్లలో ఒకదానిలో స్పష్టత ఇచ్చింది. గత ఏడాది నవంబర్ 21 నుంచి కొత్త గ్రాట్యుటీ రూల్స్ అమల్లోకి వస్తాయన్నది.దీంతో 2025 నవంబర్ 21న, ఆ తర్వాత కంపెనీల్లో చేరిన వర్కర్లకు ఈ నిబంధన వర్తిస్తుంది. అలాగే ప్రో రాటా ప్రాతిపదికన ఫిక్స్‌డ్-టర్మ్ ఎంప్లాయీస్, కాంట్రాక్ట్ వర్కర్లే అర్హులు. ఏడాది, రెండేండ్లకుగాను రాతపూర్వక ఒప్పందంపై ఉద్యోగంలో చేరేవారే ఫిక్స్‌డ్-టర్మ్ ఉద్యోగులు. కాగా, శాశ్వత లేదా రెగ్యులర్ ఉద్యోగులకు ఎప్పట్లాగే ఐదేండ్లపాటు ఒకే సంస్థలో పనిచేస్తేనే ఆ కంపెనీ నుంచి గ్రాట్యుటీ ప్రయోజనం పొందడానికి వీలుంటుంది.

## పెట్రోలే కాదు.. తాగే నీటిపైనా యుద్ధం ఎఫెక్ట్!

రష్యా-ఉక్రెయిన్ తర్వాత ఇప్పుడు ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు ప్రపంచ దేశాలను వణికిస్తున్నాయి. పశ్చిమ ఆసియాలో యుద్ధ మేఘాలు కేవలం ఇంధన ధరలనే కాదు, సామాన్యుడు తాగే నీటిని కూడా ఖరీదైనవిగా మారుస్తున్నాయి. హోర్ముజ్ జలసంధి గుండా రవాణాకు అంతరాయం కలగడంతో ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 119 డాలర్లకు చేరడం భారత్‌లో బాటిల్ వాటర్ ధరల పెరుగుదలకు ప్రధాన కారణమైంది.




**ప్యాకేజింగ్ భారం**

నీటి ధర పెరగడానికి కారణం నీరు కాదు, ఆ నీటిని నింపే ప్లాస్టిక్ బాటిల్. ప్లాస్టిక్ తయారీకి వాడే ౹ాజు (పాలిథిలిన్ టెరెఫ్తాలేట్) రెసిన్ గుళికలు ముడి చమురు నుండి తయారవుతాయి. చమురు ధరలు పెరగడంతో, ఈ ముడిపదార్థాల ధరలు గత పక్షం రోజుల్లోనే భారీగా పెరిగాయి. మార్కెట్ లీడర్ బిస్లేరి ఇప్పటికే వాటర్ బాటిళ్ల ధరలను 11 శాతం పెంచింది. 12 లీటర్ బాటిళ్ల బాక్స్ ధర ఏకంగా రూ. 24 పెరిగింది. ప్యాకేజింగ్ ఖర్చులు 70 శాతం పెరగడంతో లీటర్ బాటిల్ ధర రూ. 20కి చేరుకుందని బిస్లేరి సీఈఓ ఏంజెలో జార్జ్ తెలిపారు. ౹ాజు ప్రిఫార్మ్ ధర కిలోకు రూ. 115 నుండి రూ. 180కి పెరగడమే కాకుండా, సరఫరాలో తీవ్ర కొరత ఏర్పడిందని మహారాష్ట్ర బాటిల్డ్ వాటర్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ తెలిపింది.

**పరిశ్రమలపై 'చైన్ రియాక్షన్'**

కెమ్కో ప్లాస్టిక్ ఇండస్ట్రీస్ డైరెక్టర్ వైభవ్ సరోగి అభిప్రాయం ప్రకారం, ఈ ప్యాకేజింగ్ సెగ కేవలం తాగునీటికే పరిమితం కాదు. ౹ాజు ప్యాకేజింగ్‌ను ఎక్కువగా ఉపయోగించే సాఫ్ట్ డ్రింక్స్, ఫుడ్ డెలివరీ, ఫార్మాస్యూటికల్స్, కాస్మెటిక్స్ రంగాలు కూడా ప్రభావితం కానున్నాయి.

**సామాన్యుడిపై నీటి భారం**

భారతదేశంలో స్వచ్ఛమైన నీటి లభ్యత ఇప్పటికే సవాలుగా మారింది. దేశంలో దాదాపు 70 శాతం భూగర్భ జలాలు కలుషితమయ్యాయని నివేదికలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో పట్టణాల్లో 15 శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 6 శాతం గృహాలు తమ ప్రాథమిక దాహం తీర్చుకోవడానికి బాటిల్ వాటర్ పైనే ఆధారపడుతున్నాయి.

**కర్మాగారాల మూసివేత**

పెరిగిన ఖర్చులను భరించలేక మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో దాదాపు 20 శాతం తయారీ ప్లాంట్లు తాత్కాలికంగా ఉత్పత్తిని నిలిపివేశాయి. యుద్ధం ఇలాగే కొనసాగితే, రానున్న రోజుల్లో బాటిల్ వాటర్ ధరలు మరింత భారమయ్యే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.




# ప్రభాస్ దగ్గరున్న అతడిని దొంగిలిస్తా..

## పూజా హెగ్డే ఫన్నీ కామెంట్స్ వైరల్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ గురించి హీరోయిన్ పూజా హెగ్డే చేసిన సరదా వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె, ప్రభాస్ ఆతిథ్యం, ముఖ్యంగా ఆయన పంపించే భోజనం గురించి ఆసక్తికరంగా మాట్లాడారు. ఆమె చేసిన కామెంట్స్ అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. పూజా హెగ్డే, ప్రభాస్ కలిసి 'రాధే శ్యామ్' సినిమాలో నటించిన విషయం తెలిసిందే. ఆ సినిమా షూటింగ్ సమయంలో ప్రభాస్ తరచూ యూనిట్ సభ్యులకు రుచికరమైన భోజనం పంపించేవారని, ఆ అనుభవం తనకు ఇప్పటికీ గుర్తుందని పూజా తెలిపారు. "ప్రభాస్ గురించి చెప్పాలంటే ముందుగా ఆయన పంపించే ఫుడ్ గురించే గుర్తొస్తుంది. ఆయన దగ్గర నుంచి తీసుకోవడానికి ఇంకేమీ అవసరం లేదు. ఒకవేళ అవకాశం వస్తే ఆయన దగ్గర ఉన్న కుక్‌ను మాత్రం దొంగిలిస్తాను. అంత రుచిగా వంట చేస్తారు" అంటూ నవ్వుతూ వ్యాఖ్యానించారు. ఆమె ఈ వ్యాఖ్యలను సరదాగా చేసినప్పటికీ, ప్రస్తుతం సోషల్ మీడియాలో అవి వైరల్‌గా మారాయి. అభిమానులు కూడా ప్రభాస్ ఆతిథ్యాన్ని మరోసారి గుర్తు చేసుకుంటూ కామెంట్లు చేస్తున్నారు. ప్రభాస్ షూటింగ్ సెట్లలో తనతో కలిసి పనిచేసే నటీనటులు, టెక్నీషియన్లకు తరచూ ప్రత్యేకంగా భోజనం పంపించడం తెలిసిందే. ఇప్పటికే పలువురు సినీ ప్రముఖులు ఆయన ఆతిథ్యం, పెద్ద మనసు గురించి పలు సందర్భాల్లో ప్రశంసించారు. ఇప్పుడు పూజా హెగ్డే వ్యాఖ్యలు కూడా అదే విషయాన్ని మరోసారి గుర్తు చేశాయి. ఇదిలా ఉంటే, ప్రభాస్ ప్రస్తుతం వరుస పాన్ ఇండియా చిత్రాలతో బిజీగా ఉన్నారు. దర్శకుడు హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న 'ఫౌజీ' చిత్రం డిసెంబర్ 3న విడుదల కానుండగా, సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందనున్న 'స్పిరిట్' చిత్రంపై కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి. వీటితో పాటు మరికొన్ని ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు ప్రభాస్ చేతిలో ఉన్నాయి. మరోవైపు పూజా హెగ్డే కూడా వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. గత కొంతకాలంగా ఆమె నటించిన చిత్రాలు ఆశించిన విజయాన్ని అందుకోకపోయినా, దక్షిణాది, బాలీవుడ్ చిత్రాల్లో అవకాశాలు అందుకుంటున్నారు. ఇటీవల తమిళ స్టార్ విజయ్ సరసన నటించిన 'జన నాయకన్' చిత్రంలో ఆమె కథానాయికగా కనిపించనున్నారు. ఈ చిత్రం జూలై 23న ప్రేక్షకుల ముందుకు రానుంది. విజయ్ రాజకీయాల్లోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో ఇది ఆయన చివరి చిత్రంగా ప్రచారం జరుగుతుండటంతో సినిమాపై భారీ ఆసక్తి నెలకొంది.

# సంజన అవుట్.. 'ప్రేమలు' బ్యూటీ ఇన్?



ధనుష్ కొత్త చిత్రంలో హీరోయిన్ మార్పుపై జోరుగా ప్రచారం.. మమిత బైజు పేరు వినిపిస్తుండగా అధికారిక ప్రకటన కోసం ఎదురుచూపులు కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం దర్శకుడు రాజ్‌కుమార్ పెరియసామి తెరకెక్కిస్తున్న 'ఓం' చిత్రంలో నటిస్తున్న ఆయన, ఆ సినిమా పూర్తయ్యాక దర్శకుడు తమిళరసన్ పచ్చముత్తు దర్శకత్వంలో ఓ కమర్షియల్ ఎంటర్‌టైనర్ చేయనున్నారు. అనంతరం మారి సెల్వరాజ్ రూపొందించనున్న హిస్టారికల్ మూవీ, వెట్రిమారన్ తెరకెక్కించే ప్రతిష్ఠాత్మక 'తమిళ్ మురుగన్' చిత్రాలు కూడా ధనుష్ లైనప్‌లో ఉన్నాయి. ఇదిలా ఉంటే, తమిళరసన్ పచ్చముత్తు సినిమాకు హీరోయిన్ ఎంపికపై కోలీవుడ్‌లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. తొలుత ఈ చిత్రంలో 'లబ్బర్ పందు' ఫేమ్ సంజనను కథానాయికగా ఎంపిక చేసినట్లు వార్తలు వినిపించాయి. అయితే ఇప్పుడు ఆమె స్థానంలో 'ప్రేమలు' సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న మమిత బైజును తీసుకునే అవకాశాలు ఉన్నట్లు సినీ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. ధనుష్ సూచన మేరకే మమిత బైజు పేరును పరిశీలిస్తున్నట్లు కోలీవుడ్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఇటీవల మమితకు యువతలో పెరిగిన క్రేజ్, దక్షిణాది భాషల్లో ఏర్పడిన మార్కెట్ చిత్రానికి ప్లస్ అవుతుందని చిత్రబృందం భావిస్తున్నట్లు సమాచారం. దీంతో ఈ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మరోవైపు, సంజనకు ఈ అవకాశం దక్కి ఉంటే ఆమె కెరీర్‌కు పెద్ద బ్రేక్ అయ్యేదని కొందరు నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. హీరో అభిప్రాయం మేరకు హీరోయిన్ ఎంపిక జరగడం చిత్ర పరిశ్రమలో సహజమేనని మరికొందరు అభిమానులు వ్యాఖ్యానిస్తున్నారు. మమిత బైజు ఎంపిక ఖరారైతే ధనుష్‌తో ఆమె తొలిసారి జోడీ కట్టనున్న చిత్రం ఇదే కానుంది. అయితే ఈ వార్తలపై చిత్రబృందం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ప్రస్తుతం సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం మాత్రమే కావడంతో, హీరోయిన్ ఎంపికపై త్వరలోనే క్లారిటీ వచ్చే అవకాశముంది.



# ఖరీదైన కారు కొన్న నటి హేమ.. ధర ఎంతంటే?

### మెర్సిడెస్-బెంజ్ లగ్జరీ కారు సొంతం.. కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా డెలివరీ

తెలుగు సినీ పరిశ్రమలో క్యారెక్టర్ ఆర్టిస్టుగా ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న నటి హేమ తాజాగా ఓ ఖరీదైన లగ్జరీ కారును కొనుగోలు చేశారు. ప్రపంచ ప్రఖ్యాత ఆటోమొబైల్ సంస్థ మెర్సిడెస్-బెంజ్కు చెందిన కొత్త కారును ఆమె తన కుటుంబ సభ్యులతో కలిసి డెలివరీ తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో పంచుకోగా, ప్రస్తుతం అది వైరల్‌గా మారింది. కొత్త కారు డెలివరీ కోసం కుటుంబ సభ్యులు, సన్నిహితులతో కలిసి షోరూమ్‌కు వెళ్లిన హేమ, వాహనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. షోరూమ్ ప్రతినిధులు కారు తాళాలను అందజేయగా, ఆ సందర్భంగా హేమ ఎంతో సంతోషంగా కనిపించారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అభిమానులు, సినీ ప్రముఖులు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. "కొత్త ప్రయాణం విజయవంతంగా సాగాలి", "కంగ్రాట్స్ హేమ గారు" అంటూ కామెంట్లు చేస్తున్నారు. తెలుగు చిత్ర పరిశ్రమలో వందలాది చిత్రాల్లో నటించిన హేమ, తనదైన కామెడీ టైమింగ్, సహజ నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఇటీవల సినిమాల్లో కనిపించడం తగ్గించినప్పటికీ, పలు సందర్భాల్లో వార్తల్లో నిలుస్తూనే ఉన్నారు. ఈసారి మాత్రం కొత్త లగ్జరీ కారుతో అందరి దృష్టిని ఆకర్షించారు. సినీ వర్గాల సమాచారం ప్రకారం, హేమ కొనుగోలు చేసిన మెర్సిడెస్-బెంజ్ కారు ధర సుమారు రూ.1.5 కోట్ల వరకు ఉండొచ్చని తెలుస్తోంది. అయితే ఆమె కొనుగోలు చేసిన మోడల్‌పై అధికారిక వివరాలు వెల్లడికాలేదు. ఆధునిక భద్రతా ఫీచర్లు, ప్రీమియం ఇంటీరియర్, అత్యాధునిక టెక్నాలజీతో కూడిన ఈ లగ్జరీ కారు ప్రస్తుతం మార్కెట్లో అత్యంత ప్రీమియం మోడళ్లలో ఒకటిగా గుర్తింపు పొందింది.



# మూడో పెళ్లిపై విమర్శలు..

### ఆమిర్‌ఖాన్ ఏడ్చాడన్న ఆప్తమిత్రుడు అమీన్ హాజీ

### "బంధాలకు ఎంతో విలువ ఇస్తాడు..

### కుటుంబం, పిల్లల బాధ్యతలను ఎప్పుడూ విస్మరించలేదు" అంటూ మద్దతు

బాలీవుడ్ స్టార్ హీరో ఆమిర్ ఖాన్ ఇటీవల గౌరీ స్ప్రాట్‌ను వివాహం చేసుకున్న అనంతరం సోషల్ మీడియాలో ఆయన మూడో పెళ్లిపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆమిర్‌కు అత్యంత సన్నిహితుడు, నటుడు-దర్శకుడు అమీన్ హాజీ ఆయనకు అండగా నిలిచారు. దాదాపు 35 ఏళ్లుగా ఆమిర్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేస్తూ, ఆయన వ్యక్తిత్వంపై వస్తున్న విమర్శలకు సమాధానం చెప్పారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన అమీన్ హాజీ.. ఆమిర్ ఖాన్ బంధాలకు ఎంతో విలువ ఇచ్చే వ్యక్తి అని అన్నారు. గతంలో తన వివాహ బంధాలు ముగిసిన సందర్భాల్లో ఆయన తీవ్ర మనోవేదనకు గురయ్యారని, ఎంతో బాధతో కన్నీరు పెట్టుకున్న సందర్భాలను తాను ప్రత్యక్షంగా చూశానని తెలిపారు. బయటివారు చాలా సులభంగా విమర్శలు చేస్తారని, కానీ ఒక బంధం ముగిసినప్పుడు ఆమిర్ ఎంతగా కుంగిపోయాడో చాలా మందికి తెలియదని పేర్కొన్నారు. అంతేకాదు, తన మాజీ భార్యలు, పిల్లల పట్ల ఆమిర్ ఎప్పుడూ బాధ్యతాయుతంగానే వ్యవహరించారని అమీన్ హాజీ చెప్పారు. జీవితంలో కొత్త నిర్ణయాలు తీసుకున్నప్పటికీ, పాత బంధాలను గౌరవిస్తూ ముందుకు సాగాడని వెల్లడించారు. కుటుంబ సభ్యులందరితో ఇప్పటికీ మంచి అనుబంధాన్ని కొనసాగిస్తున్నాడని ఆయన స్పష్టం చేశారు.

**మాజీ భార్యలు పెళ్లికి రాకపోవడంపై..**

ఆమిర్ వివాహానికి మాజీ భార్యలు రీనా దత్తా, కిరణ్ రావు హాజరుకాకపోవడంపై కూడా సోషల్ మీడియాలో పలు ఊహాగానాలు వినిపించాయి. దీనిపై స్పందించిన అమీన్ హాజీ.. ఆ సమయంలో కిరణ్ రావు విదేశీ పర్యటనలో ఉండటంతో వేడుకకు హాజరుకాలేకపోయారని, ఆమె కుమారుడు ఆజాద్ మాత్రం వివాహానికి హాజరయ్యాడని తెలిపారు.

# దళపతి వస్తుంటే తప్పుకోవాలి కదా'..

### విజయ్ కోసం వాయిదా పడిన జీవీ ప్రకాశ్ సినిమా

### 'జన నాయగన్'తో పోటీ వద్దన్న 'ఇమ్మోర్టల్' టీమ్..

### సెప్టెంబర్ 4న విడుదల

ప్రముఖ సంగీత దర్శకుడు, నటుడు జీవీ ప్రకాశ్ కుమార్ కథానాయకుడిగా, కయాదు లోహర్ కథానాయికగా నటిస్తున్న హారర్ థ్రిల్లర్ 'ఇమ్మోర్టల్' విడుదల తేదీ మారింది. "నాకు మరణం లేదు" అనే ట్యాగ్‌లైన్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని తొలుత జూలై 23న విడుదల చేయాలని మేకర్స్ ప్రకటించారు. అయితే ఇప్పుడు ఈ సినిమా విడుదలను సెప్టెంబర్ 4కు వాయిదా వేస్తున్నట్లు చిత్రబృందం అధికారికంగా వెల్లడించింది. దర్శకుడు మరియప్పన్ చిన్న తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని అరుణ్‌కుమార్ ధనశేఖరన్ నిర్మిస్తున్నారు. విడుదల తేదీ మార్పుకు కారణం కోలీవుడ్ స్టార్ హీరో, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'జన నాయగన్' అదే రోజు ప్రేక్షకుల ముందుకు రావడమేనని సినీ వర్గాలు చెబుతున్నాయి. విజయ్ రాజకీయాల్లోకి అడుగుపెట్టనున్న నేపథ్యంలో ఇదే ఆయన చివరి సినిమా కావడంతో ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. దీంతో బాక్సాఫీస్ పోటీని నివారించేందుకు 'ఇమ్మోర్టల్' విడుదలను వాయిదా వేయాలని చిత్రబృందం నిర్ణయించింది. ఈ సందర్భంగా జీవీ ప్రకాశ్ కుమార్ తన ఎక్స్ ఖాతాలో చేసిన పోస్ట్ అభిమానులను ఆకట్టుకుంటోంది. "దళపతి వస్తుంటే తప్పుకోవాలి కదా... అదీ చివరిసారిగా!" అంటూ విజయ్‌కు, 'జన నాయగన్' చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, "మీ అందరి ప్రేమ, మద్దతుతో 'ఇమ్మోర్టల్' సెప్టెంబర్ 4న థియేటర్లలోకి వస్తోంది" అని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే, ఇప్పటికే విడుదలైన 'ఇమ్మోర్టల్' టీజర్‌కు ప్రేక్షకుల నుంచి



EDITED , PRINTED, PUBLISHED & OWNED BY PRINTED AND PUBLISHED BY MAHESH ETABONIA ON BEHALF OF NETI PRASTAVANAM MEDIA NETWORK , HNO-14-249/1/37 SAI NAGAR COLONY,MEDCHAL(V) MEDCHAL MALKAJGIRI, -501401 at 14-249/1/37 Sai Nagar Colony, MEDCHAl, TELANGANA STATE , EDITOR : MAHESH ETABONIA :9908086026 Website : https://netiprasthanam.in/